## సేవ చేయడంలోనే ఆనందం



కుద్బిగూడలో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ బద్దుల శిరీష ఓంప్రకాష్ యాదవ్

**కాచిగూడ:** అందరూ సేవాభావం అలవర్చుకుంటే సమాజం ఎంతో అభివృద్ధి చెందుతుందని కాచిగూడ బీఆర్ఎస్ ఇన్‌చార్జి డాక్టర్ బద్దుల శిరీష ఓంప్రకాష్ యాదవ్ అన్నారు. టీఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యులు సునిల్ బిడ్లాన్ ఆధ్వర్యంలో ఆదివారం కుద్బిగూడలో 28 సంవత్సరాలుగా ప్రతి వేసవిలో ఏర్పాటు చేస్తున్న చలివేంద్రాన్ని ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. నిత్యం రద్దీగా ఉండే ఈ చౌరస్తాలో ప్రజలకు స్వచ్ఛమైన చల్లని నీరు అందించడం అభినందనీయమని అన్నారు. జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్‌పటేల్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నేత దాత్రిక్ నాగేందర్ బాబ్జీ, బబ్లూ సింగ్, అంటో, ఎల్.రమేష్, బి.శ్రీకాంత్, మహేష్, రాజేష్, సచిన్ పాల్గొన్నారు.

## మంత్రివర్గంలో మాదిగలకు అవకాశం కల్పించాలి

**ఉస్మానియా యూనివర్సిటీ:** రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు అవకాశం కల్పించాలని మాదిగ రీసెర్చ్ స్కాలర్స్ స్టూడెంట్స్ ఐక్య వేదిక కన్వీనర్ వలిగొండ నరసింహ ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. జగ్జీవన్‌రామ్ నుంచి ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీకి సాంప్రదాయ ఓటు బ్యాంక్‌గా మాదిగలు ఉన్నారని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిగలను విస్మరించినందునే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయారని తెలిపారు.

## క్రైస్తవులకు రక్షణ ఇవ్వాలి

**ఉస్మానియా యూనివర్సిటీ:** క్రైస్తవులపై జరుగుతున్న దాడుల నుంచి రక్షణ కల్పించాలని సామాజిక విప్లవకారుడు డా.ప్రేమ్‌కుమార్ ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. ఏపీలో పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టి దాడులను ప్రేరేపించే సంస్థలపై నిషేధం విధించాలని డిమాండ్ చేశారు. ప్రపంచ శాంతి కోసం కృషి చేస్తున్న పాస్టర్లను మత ప్రచారకులుగా ముద్ర వేసి దుషించడం తగదని పేర్కొన్నారు.

## 'ఎమ్మెల్సీ కవితపై విమర్శలు తగవు'

**ఉస్మానియా యూనివర్సిటీ:** తెలంగాణ జాగృతి అధినేత్రి, ఎమ్మెల్సీ కవితపై కాంగ్రెస్ నేతల విమర్శలు చేయడం తగదని ఓయూ జేఏసీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు డాక్టర్ కందుల మధు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బీసీ బిల్లుపై పోరాడిన కవితను ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ విమర్శించడం సిగ్గు చేటు అన్నారు. వెంటనే అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని లేకుంటే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## ఆకట్టుకున్న బులుసు అపర్ణ అష్టావధానం

**సుల్తాన్‌బజార్:** విశ్వావసు నామ ఉగాది సందర్భంగా ఆదివారం రసతరంగిణి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో ప్రముఖ అవధాని డాక్టర్ బులుసు అపర్ణ అష్టావధానం చేశారు. పృచ్ఛకులుగా డాక్టర్ ఆచార్య ఫణీంద్ర, మరుమాముల దత్తాత్రేయ శర్మ, వీవీ సత్యప్రసాద్, డాక్టర్ వారిజరాణి, డాక్టర్ వాసుదేవ రావు, సరస్వతి రామ శర్మ, సాధన నరసింహాచార్య, డాక్టర్, అవుసుల భాను ప్రకాష్ వ్యవహరించారు. బులుసు అపర్ణ అష్టావధానం అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో రసతరంగిణి అధ్యక్షుడు చిలకమర్రి కిషోర్, కార్యదర్శి టీకేఎల్ఎన్ ఆచార్యులు, కోశాధికారి వంగల రంగనాథ్, పెద్ద ఎత్తున ప్రేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## 'హెచ్‌సీయూ విద్యార్థుల అరెస్టు అన్యాయం'

**ఉస్మానియా యూనివర్సిటీ:** హెచ్‌సీయూ విద్యార్థులపై పోలీసుల దాడులు, అరెస్టుల అన్యాయమని జార్జిరెడ్డి పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఎస్ నాగేశ్వర్ రావు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. హెచ్‌సీయూకు చెందిన 400 ఎకరాల భూములను రాష్ట్ర ప్రభుత్వం విక్రయించడాన్ని అడ్డుకుంటున్న విద్యార్థులపై అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేయడం దారుణమన్నారు. వెంటనే వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## ఏబీవీపీ నాయకులపై లాఠీచార్జి తగదు

**ఉస్మానియా యూనివర్సిటీ:** హెచ్‌సీయూ భూముల వేలాన్ని అడ్డుకున్న ఏబీవీపీ నాయకులు, ఇతర విద్యార్థులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు నగర కార్యదర్శి పృథ్వీతేజ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 60 ఏండ్లుగా ఎంతోమంది విద్యావంతులను అందించిన హెచ్‌సీయూకు చెందిన 400 ఎకరాల భూములను కార్పొరేట్ శక్తులకు విక్రయించాలనుకోవడం తగదన్నారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు కోసం వర్సిటీల భూములు అమ్మడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. హెచ్‌సీయూలో ఇంచుభూమిని విక్రయించకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు.

ఎస్వీకేంద్రంలో పంచాంగ పఠనం చేస్తున్న మృత్యుంజయ శర్మ



ఉగాది వేడుకల్లో మున్నూరుకాపు మహాసభ ప్రతినిధులు



మాట్లాడుతున్న పండితుడు సుబ్రహ్మణ్య శర్మ



భవానీశంకర ఆలయంలో పంచాంగ పఠనంలో భక్తులు



# షడ్రుచుల సమ్మేళనం.. ఉగాది పర్వం

### కనుల పండువగా విశ్వావసు నామ సంవత్సర ఉగాది సంబురాలు

ముషీరాబాద్, అంబర్‌పేట జోన్ల పరిధిలో ఆదివారం విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. పంచాంగ శ్రవణంతో ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పంచాంగం వినడానికి భక్తులు పెద్ద ఎత్తున సంప్రదాయ దుస్తువుల్లో ఆలయానికి తరలివచ్చారు. ప్రజలు వారి ఇళ్లలో పూజలు చేసి ఉగాది పచ్చడిని ప్రసాదంగా స్వీకరించారు. న్యూ నల్లకుంటలోని సీతారామాంజనేయ సరస్వతి అమ్మవారిని ప్రత్యేకంగా పట్టు వస్త్రాలు, పుష్పాలతో అలంకరించారు. – ముషీరాబాద్, అంబర్‌పేట జోన్ల బృందం



శంకరమఠంలో శారదాంబకు కుంకుమార్చన



ఉగాది వేడుకల్లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సతీమణి కావ్య, బీజేపీ నాయకులు



వివేక్‌నగర్‌లోని ఆంజనేయస్వామి ఆలయంలో పంచాంగ పఠనం



గోల్నాక దుర్గానగర్ ఆలయంలో డీపీ రెడ్డి ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం





శంకరమఠంలో పంచాంగ పఠనం చేస్తున్న వెంకట్రామశాస్త్రి, హాజరైన భక్తులు



లక్ష్మీగణపతి దేవాలయంలో పంచాంగం వింటున్న కార్పొరేటర్ పావనివినయ్‌కుమార్, భక్తులు



## దేవాలయాల్లో పంచాంగ పఠనం

**ముషీరాబాద్:** ముషీరాబాద్‌లోని ఆలయాల్లో పంచాగ శ్రవణ కార్యక్రమాలు, ఉగాది పచ్చడి పంపిణీ నిర్వహించారు. భోలక్‌పూర్ దేవునితోటలోని 400ల సంవత్సరాల చరిత్ర గల భవానీశంకర ఆలయంలో పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గాంధీనగర్‌లోని సంగమేశ్వర దేవాలయంలో జరిగిన పంచాగ శ్రవణ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ, భోలక్‌పూర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు వై.శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

**శంకరమఠంలో..**

నల్లకుంట శంకరమఠంలో శక్తి గణపతికి ఆది పూజలు కావించి, చంద్రమౌళీశ్వరస్వామికి విశేష పూజలు నిర్వహించారు. అలాగే లోకమాత శారదా మాతకు కుంకుమార్చనలు కావించిన అర్చకస్వాములు అర్చనలు చేసి హారతులు ఇచ్చారు. భక్తులకు ఉగాది పచ్చడి, ప్రసాద వితరణ కావించారు. సాయంత్రం శ్రీ మార్తి వెంకట్రామశాస్త్రి పంచాంగ శ్రవణం చేశారు.

**శివం ప్రాంగణంలో..**

శ్రీసత్యసాయి సేవ సంస్థలు హైదరాబాద్ ఆధ్వర్యంలో శివం ప్రాంగణంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉదయం 5 గంటలకు ఓంకారం, సుప్రభాతం, నగర సంకీర్తన నిర్వహించారు. అనంతరం భక్తులకు ఉగాది పచ్చడి, ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం గోపూజ నిర్వహించారు. అనంతరం పూర్ణకుంభంతో స్వామివారిని స్వాగతించి వేదపఠనం చేశారు. 5.50 గంటలకు టీటీడీ వేద విజ్ఞాన పీఠం ప్రిన్సిపాల్ బ్రహ్మశ్రీ శివ సుబ్రహ్మణ్య అవధాని పంచాంగ శ్రవణం చేశారు. చివరగా గురు వందన సభ జరిగింది. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి వేద సేవా పురస్కారంతో వేదపండితులకు ఆత్మీయ సత్కారం చేశారు. ఈ వేడుకల్లో సత్యసాయి సేవ స ంస్థలు హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మల్లేశ్వర్‌రావు, సత్యసాయి సేవా సంస్థలు తెలుగు రాష్ట్రాల కన్వీనర్ హెచ్.జీ. దొరతదితరులు పాల్గొన్నారు.

**ఆంజనేయస్వామి దేవాలయంలో..**

**చిక్కడపల్లి:** వివేక్‌నగర్ ఆంజనేయస్వామి దేవాలయంలో పంచాంగ శ్రవణం కార్యక్రమం ఆదివారం సాయంత్రం జరిగింది. ఆలయంలో పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ జానకీసుధాకర్, ఈవో మాచర్ల దేవనాథం, ముఖ్యఅర్చకులు బుగ్గాలక్ష్మీపతిశర్మ, అర్చకులు కందాళ వెంకటాద్రి, కమిటీ సభ్యులు జి.పద్మావతి, నిర్మల, ముక్కా రామకృష్ణ, గండి హరీష్, సీతారాణి, ఎం.లక్ష్మీనారాయణ, కంది సుబ్బారావు, దాసరి నవీన్ ప్రసాద్, వెన్నలకంటి వెంకటి శశికుమార్, కొత్తూరి వెంకటప్రతాప్ కుమార్ లోకనాథ్, ఎ.వెంకటరావు, గణేష్, ఎం.బి. రామకోటేశ్వర్‌రావు, మోహన్‌రావు పాల్గొన్నారు.

**శ్రీలక్ష్మీగణపతి దేవాలయంలో..**

ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని శ్రీ లక్ష్మీగణపతి దేవాలయంలో ఆదివారం సాయంత్రం పంచాంగ పఠనం అర్చకుడు ఆచారి చేశారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ కార్పొరేటర్ పావనివినయ్‌కుమార్, బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంటరీ జాయింట్ కన్వీనర్ వినయ్‌కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ మారిశెట్టి నర్సింగ్‌రావు, ఈఓ లక్ష్మారెడ్డి, అర్చకులు ఎ.కాశీనాథ శర్మ, జగన్‌మోహనచార్యులు, భవనందశర్మ, గోపాలచారి, రామాచారి, సభ్యులు బాబ్జీ, భానుచందర్, దినేష్, శివకుమార్, రాజేష్, గిరిబాబు, నవీన్‌కుమార్, సురేష్‌యాదవ్, గజానంద్, గణేష్, లలిత, రామకృష్ణఅణ, శ్రీనివాస, శివకుమార్, చంద్రగిరి, శ్రీనివాస్‌గౌడ్‌లు భక్తులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు



మోతీమార్కెట్‌లో జరిగిన ఉగాది పూజలో భక్తులు



శివంలో గోపూజ నిర్వహిస్తున్న భక్తులు



శివంలో వేద పండితులను సన్మానిస్తున్న సత్యసాయి సేవ సంస్థల నిర్వాహకులు

## రిజర్వేషన్లపై బీసీ కుల సంఘాలతో సీఎం చర్చించాలి



గుజ్జ సత్యం

**కాచిగూడ:** బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీలో రెండు బిల్లులు పాస్ చేయడం చరిత్రాత్మకమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం పేర్కొన్నారు. ఈ రిజర్వేషన్లపై బీసీ సంఘాలతో చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు. స్థానిక సంస్థలలో రిజర్వేషన్ల పెంపు అంశంలో ఇబ్బంది లేదన్నారు. విద్య, ఉద్యోగ రిజర్వేషన్లకు సంబంధించి రాజ్యాంగ సవరణ అవసరం కావచ్చన్నారు. తెలంగాణలో జరుగుతున్న బీసీ ఉద్యమంతో దేశంలోని బీసీలు అందరూ ఉద్యమానికి సిద్ధమవుతున్నారని ఆయన తెలిపారు.

◆ బిల్లులను కేంద్రానికి పంపించి రాష్ట్ర ప్రభుత్వం చేతులు దులిపేసుకోవడం సరికాదన్నారు. బిహార్, తమిళనాడులో రిజర్వేషన్లు పెంచినప్పుడు బిల్లులు ఆమోదం పొందడానికి చట్టాలు చేసినప్పుడు జీవోలు జారీ చేసి ఉద్యోగాల భర్తీ చేశారని ఆయన వివరించారు. రిజర్వేషన్ల పెంపుదల శాతాన్ని కోర్టులు కొట్టివేయకుండా కేంద్రంపై వత్తిడి తెచ్చి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చి సవరించిందని ఆయన గుర్తు చేశారు. సుప్రీంకోర్టు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల కేసులో 50శాతం సీలింగ్ ఎత్తివేసిందన్నారు. న్యాయ నిపుణులతో చర్చించి అమలు కోసం పకడ్బందీగా చర్యలు చేపట్టాలని కోరారు.

## సుందర ప్రహ్లాదాచార్యులుకు వంశీ ఉగాది పురస్కారం

**చిక్కడపల్లి:** కలియుగంలో ఆధ్యాత్మిక మార్గమే రక్షణ కల్పిస్తుందని పుష్పగిరి విద్యాశంకర భారతి మహాస్వామి అన్నారు. చిక్కడపల్లిలోని ఆదివారం రాత్రి త్యాగరాయ గానసభలో విశ్వావసు నామ ఉగాది నామ సంవత్సరం సందర్భంగా వంశీ సంస్థల ఆధ్వరంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా టీటీడీ వేదపండితుడు భట్టార్ సుందర ప్రహ్లాదాచార్యులుకు వంశీ ఉగాది పురస్కారాన్ని ప్రదానం చేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు వంశీ రామరాజు, మీనాక్షి, రేలంగి నరసింహారావు, చంద్రశేఖర, టి,సుధాదేవి, సుధామయి, తులసీరామ్, సంతోష్‌కుమార్, భాస్కరరావు, సురేష్‌శర్మ, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సుందర ప్రహ్లాదాచార్యులుకు పురస్కారంప్రదానం చేస్తున్న పుష్పగిరి విద్యాశంకర భారతి మహాస్వామి

## పర్యావరణ హితంగా శ్రీరామనవమి శోభాయాత్ర నిర్వహించాలి



రంగయ్య

**కాచిగూడ:** ప్రజల్లో భక్తిభావాన్ని పెంచేందుకు శ్రీరామనవమి ఉత్సవ సమితి శోభాయాత్ర నిర్వహించడం అభినందనీయమని, అయితే ఆ యాత్రను పర్యావరణ హితంగా నిర్వహించాలని ఉత్సవ సమితికి ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (ఈపీడీసీ) అధ్యక్షుడు రంగయ్య ఆదివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. వాహనాల కారణంగా యాత్ర కాలుష్యమయం కాకుండా ఉండేందుకు భక్తులు పాదయాత్ర చేసేలా ఉత్సవ సమితి అంబర్‌పేట కన్వీనర్ డాక్టర్ ఎస్.గౌతంరావు చొరవ తీసుకోవాలని కోరారు. మారుతున్న కాలంలో ప్రతి కదలిక, ప్రతి క్షణం ప్రకృతి హితంగా నడుచుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. శోభాయాత్రలో కాలుష్యకారక వాహనాలు నడపడం తగదని అన్నారు. శోభాయాత్రలో ప్రజలను పాదయాత్రగా మాత్రమే పాల్గొనాలని పిలుపునిచ్చి సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయమే ప్రకృతి సంరక్షణ అని దానికి భిన్నంగా శోభాయాత్ర సాగడం తగదని అన్నారు. పర్యావరణ హిత యాత్ర విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు.

## 'రాగి, వేప చెట్లకు ఎంతో ప్రాముఖ్యం ఉంది'



చెప్పల్‌బజార్ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో మొక్కలను నాటిన ఆలయ కమిటీ

**కాచిగూడ:** చెప్పల్‌బజార్‌లోని శ్రీఆంజయనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ ప్రతినిధులు దాత్రిక్ నాగేందర్ బాబ్జి, ఇజాపా కృష్ణ తదితరులు ఆదివారం రాగి, వేప మొక్కలను నాటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాగి, వేప చెట్లకు ఎంతో ప్రాముఖ్యం ఉందన్నారు. వీటి ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకుని ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో మొక్కలను నాటినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.వాసు, ప్రవీణ్, నాగ్‌నాథ్, పండిత్ అశుతోష్ కుమార్ పాల్గొన్నారు.

## రాజ్యాంగంపై కళాకారులతో ప్రచారం చేయాలి

**సుందరయ్య విజ్ఞాన కేంద్రం:** భారత రాజ్యాంగం పది కాలల పాటు వర్థిల్లాలి అంటే దాని ప్రతిష్ట గురించి పల్లె పల్లెన కళాకారులతో ప్రచారం చేయాలని టీపీఎస్‌కే అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో భారత రాజ్యాంగ శ్రవణం చేశారు. ఈ సందర్భంగా భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రాజ్యాంగం అంటే శాస్త్రీయ విజ్ఞానానికి ప్రామాణిక గ్రంథమని అన్నారు. ఈ దేశానికి రాజ్యాంగమే శ్రీరామ రక్ష అని పేర్కొన్నారు. దేశ ప్రణాళికలు శాస్త్రీయ పరమైన సరికొత్త ఆలోచనలతో సరికొత్త సాంస్కృతిక పునాదులు వేయాల్సిన అవసరం ఉందన్నారు. మత శక్తుల నుంచి రాజ్యాంగాన్ని కాపాడుకున్నప్పుడే శాస్త్రీయ సమాజాన్ని నిర్మించగలుగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారుల జేఏసీ చైర్మన్ మురళీధర్ దేశ్‌పాండే, జి. నరేష్, పి.నాగేశ్వర్‌రావు, మహేశ్ దుర్గే, స్వామి, రాజాగౌడ్, బ్రహ్మణి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న భూపతి వెంకటేశ్వర్లు

## రైలుకింద పడి వ్యక్తి ఆత్మహత్య

**కాచిగూడ:** అప్పుల బాధను తట్టుకోలేక రైలుకింద పడి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ వీఎల్ చారి తెలిపిన వివరాల ప్రకారం... శివరాంపల్లి – బుద్వేల్ రైల్వేస్టేషన్ల మధ్య లంగర్‌హౌజ్ ప్రాంతానికి చెందిన ప్రభాకర్ కుమారుడు బి.భానుచందర్ (34) అబిడ్స్‌లోని జ్యూవెలరీ షాపులో పనిచేస్తున్నాడు. ఇతనికి ఇంకా పెళ్లి కాలేదు. మృతదేహాన్ని రైల్వే పోలీసులు ఉస్మానియా మార్చురీకి తరలించి కేసు నమోదు చేశారు.

## అన్ని పండుగలను గౌరవించినప్పుడే మత సామరస్యం

**సుందరయ్యవిజ్ఞానకేంద్రం:** అన్ని పండగలను గౌరవించినప్పుడే మత సామరస్యం అనేది ఉంటుందని అంబేడ్కర్ విద్యాసంస్థల డైరెక్టర్ డా.విష్ణు ప్రియ అన్నారు. ఆదివారం అంబేడ్కర్ కళాశాలలో రంజాన్ వేడుకలను నిర్వహించారు. కళాశాలలో ఉన్న ముస్లిం స్టాఫ్‌కి ఇస్తార విందులు అందజేసి ఈద్ ముబారక్‌ను తెలిపారు. ఈ సందర్భంగా విష్ణుప్రియ మాట్లాడుతూ.. ఎలాంటి మత భేదాలు లేకుండా తమ విద్యాసంస్థల్లో అన్ని పండుగలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కళాశాల డైరెక్టర్లు, ప్రిన్సిపాల్, హెచ్‌ఓడీలు తదితరులు పాల్గొన్నారు.

**మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట**

**ముషీరాబాద్:** రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్ అన్నారు. ఆదివారం భోలక్‌పూర్ డివిజన్‌లోని గుల్షన్‌నగర్‌లో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఎంపీ అనిల్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లింలతో కలిసి సామూహిక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వాజిద్ హుస్సేన్, భోలక్‌పూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు జఫీర్‌ఉద్దీన్, నాయకులు అల్లాద్దీన్, గుర్రం శంకర్ తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ కళాశాలలో జరిగిన రంజాన్ వేడుకల్లో పాల్గొన్న డా.విష్ణుప్రియ



సిద్దిఖ్‌నగర్‌లో ఇఫ్తార్ విందును ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రహీం



గుల్షాన్‌నగర్‌లో ఇఫ్తార్ విందును ప్రారంభించిన ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్